ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 300 | పేజీలు: 6 | వెల: రూ.3/- | ఆదివారం 8 ఫిబ్రవరి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



### కెసిఆర్‌పై చర్యలు తీసుకుంటే
# అడ్డుకున్నదెవరు
## ఎన్నాళ్లు కేంద్రాన్ని తిడుతూ పాలిస్తారు
## రేవంత్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం)

మాజీ సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎవరు అడ్డుకున్నారో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చర్యలు తీసుకోవాల్సింది సీఎం కాదా అని ప్రశ్నించారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రికి చేతగాక.. బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ తమకు అవసరం అని చెప్పుకోవాలి కానీ.. కిషన్ రెడ్డి మీదనో, కేంద్ర ప్రభుత్వం మీదనో నిందలు వేయొద్దని హితవు పలికారు. కిషన్‌రెడ్డిని అడ్డుపెట్టి సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కువ రోజులు తప్పించుకోలేరన్నారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని ఏ ఒక్క రోజైనా రాహుల్‌గాంధీ.. రేవంత్ రెడ్డిని ఆదేశించారా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌పై చర్యలకు రాహుల్ గాంధీ అడ్డుపడకుంటే తక్షణమే చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని అడ్డుకోవడం కోసం సోనియా కుటుంబం, ..మిగతా 2లో

### మున్సిపల్ ఎన్నికల్లో
# విజయం మాదే
## వికారాబాద్ జిల్లా పర్యటనలో సీఎం రేవంత్ పిలుపు

**మోదీని చూసి ఓటేస్తే గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే ఆయన్ను అడగలేం కదా? : రేవంత్ రెడ్డి**

**గులాబీ బాస్ కేసీఆర్ రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం)

ఓట్లు కావాలి కానీ ప్రజా సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? రేవంత్ రెడ్డి నిలదీశారు. వికారాబాద్ జిల్లా పరిగిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టు కోసం రూ.38 వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి పూనుకున్నారని అన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ నాయకుడని చెప్పుకునే కేసీఆర్, రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని, కేసీఆర్ మనోడు కాదని పరాయి వాడని పక్క రాష్ట్రం గురించే ఆలోచిస్తారని, ఏపీ మాజీ మంత్రి రోజా పెట్టిన చేపల పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ చెప్పారని ఆరోపించారు.

లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కట్టేందుకు ప్రణాళికలు పూర్తి చేస్తామని, కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లలో కూలేశ్వరం అయ్యిందని, కాళేశ్వరం వల్ల కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు వచ్చాయని ఎద్దేవా చేశారు. రూ.లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టి ప్రజాధనం వృథా చేశారని, గోదావరి జలాల ముసుగులో వేల కోట్లు కొల్లగొట్టి ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారని విమర్శించారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవేళ్లను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు.

"తెలంగాణ ఉద్యమనాయకుడని చెప్పుకునే కేసీఆర్.. ..మిగతా 2లో

# ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్ని ప్రమాదం

నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ నుంచి దట్టంగా పొగలు కమ్ముకున్నాయి. మొదటి అంతస్తులోని కంప్యూటర్ ల్యాబ్‌లో తొలుత మంటలు చెలరేగి భవనానికి వ్యాపించాయి. దీంతో కార్యాలయంలోని సిబ్బంది బయటకు పరుగులు పెట్టారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నారు. ఐదు ఫైరింజన్లతో మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రమాదానికి షార్ట్‌సర్క్యూటే కారణంగా తెలుస్తోంది. ఘటనాస్థలికి నార్త్‌జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

- హైదరాబాద్, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం)




### రేవంత్ ఎప్పటికీ
## కాంగ్రెస్ మనిషి కాదు

**ముమ్మాటికీ బడేభాయ్‌కి తమ్ముడే**

**కాంగ్రెస్, బీజేపీది మిలీ జులీ బంధం.. కేటీఆర్**

**కేసీఆర్‌తోనే బాన్సువాడ అభివృద్ధి**

**రోషముంటే పోచారం రాజీనామా చేయ్**

**రేవంత్‌రెడ్డి దూషణలు మరిచావా?**

**బాన్సువాడ, సిరిసిల్ల, బిచ్కుంద, ఎల్లారెడ్డి పట్టణాల్లో మున్సిపల్ ఎన్నికల ప్రచారం**

2



### ప్రభుత్వ చర్యల వల్ల మావోయిస్టులు
# లొంగిపోతున్నారు
## నక్సలిజంపై కీలక వ్యాఖ్యలు చేసిన ముర్ము
## బస్తర్‌లో పండుమ్ కార్యక్రమంలో రాష్ట్రపతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం)

నక్సలిజం వల్ల యువత, గిరిజనులు, దళితులు భారీగా నష్టపోయారని అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాత్మక చర్యల వల్ల బస్తర్ లో భయం, అపనమ్మకం తొలగిపోయాయని తెలిపారు. అలాగే పెద్ద సంఖ్యలో నక్స్‌లైట్లు లొంగిపోయారని పేర్కొన్నారు. అందరిలా సాధారణమైన జీవితం గడిపేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. శనివారం ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పుర్‌లో మూడు రోజుల బస్తర్ 'పండుమ్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ఈ మేరకు మట్లాడారు.

"బస్తర్ సహజ సౌందర్యం, సాంస్కృతిక సంపద ఎల్లప్పుడూ ప్రజలను ఆకర్షించాయి. కానీ దురదృష్టవశాత్తు నక్సలిజం ..మిగతా 2లో


# వాణిజ్య ఒప్పందంలో మరో ముందడుగు
## ముసాయిదాను విడుదల చేసిన భారత్- అమెరికా
## జాయింట్ స్టేట్‌ను విడుదల చేసిన ఇరు దేశాలు
## ముసాయిదా విడుదలతో పరస్పర సుంకాలపై క్లారిటీ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం)

భారత్- అమెరికా వాణిజ్య ఒప్పందంలో మరో ముందడుగు పడింది. రెండు దేశాల మధ్య పరస్పర, సమతుల్య వాణిజ్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో రూపొందించిన మధ్యంతర వాణిజ్య ఒప్పందం ముసాయిదాను సంయుక్తంగా విడుదల చేశాయి. గతేడాది ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రారంభించిన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చల్లో శనివారం విడుదల చేసిన ఉమ్మడి ప్రకటన కీలకమైన మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నాయి. ఈ ఒప్పందంలో భాగంగా అదనపు మార్కెట్ అవకాశాలను కల్పించడం, మరింత పటిష్టమైన ..మిగతా 2లో

### చెత్త, జంతు వ్యర్థాలతో...
# మురికికూపంలా మేడారం



**మేడారం మహాజాతర ముగింపుతో భారీగా పేరుకుపోయిన వ్యర్థాలు**

**సుమారు 3 వేల టన్నుల చెత్త పోగైనట్లు అధికారుల అంచనా**

**శుభ్రం చేసేందుకు రంగంలోకి దిగిన 6 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు**

**జంతు వ్యర్థాలు చూసి వాంతులొస్తున్నాయని కార్మికుల ఆవేదన**

**వ్యర్థాల్లో 48 శాతం ప్లాస్టిక్, గాజు సీసాలు ఉండటంపై ఆందోళన**

2

# మలేసియా ప్రధాని మోదీ పర్యటన
## ఘన స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు
## ప్రపంచ దేశాలు భారత్‌ను ఒక 'నమ్మకమైన భాగస్వామి'గా చూస్తున్నాయ్: ప్రధాని మోదీ




2

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

# మున్సిపల్ ఎన్నికల్లో విజయం మాదే



**మొదటి పేజీ తరువాయి...**

రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారు. కేసీఆర్ మనోడు కాదు. పరాయి వాడు. పక్క రాష్ట్రం గురించే ఆలోచిస్తారు. రోజమ్మ చేపల పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ చెప్పారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కట్టేందుకు ప్రణాళికలు పూర్తి చేస్తాం. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లలో కూలేశ్వరం అయ్యింది. కాళేశ్వరం వల్ల కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు వచ్చాయి. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవెళ్లను సస్యశ్యామలం చేస్తాం."- రేవంత్ రెడ్డి, సీఎం

మోదీని చూసి ఓటేస్తే? : అప్పులున్నా ఎన్నో సంక్షేమ పథకాలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పాలకులు చేసిన తప్పులను సరిచేస్తూ పాలన కొనసాగిస్తున్నామని, రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్, బీజేపీ ప్రయత్నించలేదని, ప్రధాని మోదీని చూసి ఓటేయాలని బీజేపీ నేతలు అడుగుతున్నారని, పెళ్లి పెద్దను చూసి పిల్లను ఇస్తే పిల్లగాడు పనికి రాకపోతే ఏం చేయాలని ఎద్దేవా చేశారు. మోదీని చూసి ఓటేస్తే, గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే, మోదీని అడగలేము కదా అని ప్రశ్నించారు.

ఆ 2 పార్టీల మధ్య చీకటి ఒప్పందం : బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారని, కాంగ్రెస్‌తో పోరాడటం మా వల్ల కాదని, బీజేపీతో బీఆర్ఎస్ కలిసిపోయిందని, కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయని విమర్శించారు. పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్ నేతలు అడగకుండానే ఓటేసేవారని అన్నారు. సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, బీజేపీ నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదని హితవు పలికారు.

కృష్ణానదిలో తేలేవాళ్లు : కేసీఆర్ దళితులను మోసం చేస్తే దళితుడైన గడ్డం ప్రసాద్ ప్రస్తుతం స్పీకర్‌గా ఉన్నారని, దళిత వ్యక్తిని సీఎం చేస్తానని చెప్పి కేసీఆర్ మోసం చేశారని సీఎం తెలిపారు. తాండూర్‌కు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఇస్తామని, పరిగి, వికారాబాద్ మున్సిపాల్టీలను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. మూసీని ప్రక్షాళన చేస్తామంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. మూసీ సమీపంలోని ఇళ్లలో బీజేపీ నేతలు ఒకరోజు నిద్రపోయారని, వరదలు వచ్చినప్పుడు మూసీ సమీపంలోని ఇళ్లకు వెళ్లాలని బీజేపీ నేతలను కోరానని, వరదలు వచ్చినప్పుడు బీజేపీ నేతలు వెళ్లి ఉంటే మూసీలో కొట్టుకుపోయి కృష్ణానదిలో తేలేవాళ్లని అన్నారు. 70 వేల ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేపట్టి నిరుద్యోగ సమస్యను తొలగించామని పేర్కొన్నారు.

ఎవరెవరు అడ్డొస్తారో చూద్దాం : కేసీఆర్, అతని బంధువులందరికీ పదవులు ఉండాలి కాని నిరుద్యోగ పిల్లలకు ఉద్యోగాలు వద్దా అని ప్రశ్నించారు. రాసిపెట్టుకో కేసీఆర్, కిషన్‌రావు ఇంకోసారి కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని, ఇప్పటి నుంచి 8 ఏళ్ల వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, కాంగ్రెస్ హయాంలో దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని సవాల్ విసిరారు. ఎన్నికల్లో ఏం కుట్రలు

# వాణిజ్య ఒప్పందంలో మరో ముందడుగు

**మొదటి పేజీ తరువాయి...**

'సరఫరా' వ్యవస్థను నిర్మించడంపై దృష్టి సారించినట్లు చెప్పాయి.

రాబోయే ఐదేళ్లలో అమెరికా నుంచి ఏకంగా 500 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను కొనుగోలు చేయాలనే తన ఉద్దేశాన్ని సంయుక్త ప్రకటనలో భారత్ వెల్లడించింది. ఇందులో ఇంధన ఉత్పత్తులు, విమానాలు, టెక్నాలజీ ఉత్పత్తులు, కోకింగ్ కోల్ ప్రధానంగా ఉన్నాయి. అలాగే, డేటా సెంటర్లలో వాడే గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్ల వాణిజ్యాన్ని పెంపొందించుకోవడానికి ఇరు దేశాలు అంగీకరించాయి. డిజిటల్ వాణిజ్యానికి ఉన్న అడ్డంకులను తొలగించి, సరఫరా గొలుసు భద్రతపై కలిసి పనిచేయాలని నిర్ణయించాయి.

భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్త్రాలు, దుస్తులు, తోలు, పాదరక్షలు, ప్లాస్టిక్, రబ్బరు, ఆర్గానిక్ కెమికల్స్, హోమ్ డెకర్, హస్తకళా ఉత్పత్తులు, కొన్ని రకాల యంత్రాలపై 18 శాతం సుంకాన్ని అమెరికా విధిస్తుంది. జెనరిక్ మందులు, రత్నాలు, వజ్రాలు, విమాన విడిభాగాలతో సహా విస్తృత శ్రేణి వస్తువులపై ఈ పరస్పర సుంకాన్ని అమెరికా తొలగిస్తుంది.

జాతీయ భద్రతా కారణాలతో స్టీల్, అల్యూమినియంపై విధించిన పాత ఆంక్షల నుంచి భారత విమాన విడిభాగాలకు మినహాయింపు లభిస్తుంది. ఆటోమొబైల్ విడిభాగాల ఎగుమతిలో భారత్‌కు ప్రత్యేక కోటా దక్కనుంది. వీటితో పాటు, ఫార్మాస్యూటికల్స్, వాటి ముడి పదార్థాలపై భారత్ ప్రత్యేక రాయితీలను అందుకోనుంది. అమెరికా, భారత్ తమకు ఆసక్తి ఉన్న రంగాల మార్కెట్ విషయంలో పరస్పరం సహకరించుకోవాడానికి ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయి. ఈ ఒప్పందం ద్వారా కలిగే ప్రయోజనాలు ప్రధానంగా అమెరికా, భారత్‌కు దక్కేలా చూసేందుకు ఇరు దేశాలు 'రూల్స్ ఆఫ్ ఆరిజిన్'ను రూపొందించుకుంటాయి.

ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ప్రభావితం చేసే సుంకేతర అడ్డంకులను ఇరు దేశాలు పరిష్కరించుకుంటాయి. అమెరికా వైద్య పరికరాల వాణిజ్యానికి సంబంధించి దీర్ఘకాలంగా ఉన్న అడ్డంకులను పరిష్కరించడానికి భారత్ అంగీకరించింది. అలాగే, అమెరికాకు చెందిన ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ వస్తువుల మార్కెటింగ్‌ను ఆలస్యం చేసే లైసెన్సింగ్ విధానాలను భారత్ తొలగిస్తుంది. ఈ ఒప్పందం అమల్లోకి వచ్చిన ఆరు నెలలలోపు పరస్పరం ఈ అడ్డంకులను ఇరు దేశాలు తొలగించుకోనున్నాయి. దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కలిసి పనిచేసే అవసరాన్ని ఇరు దేశాలు గుర్తించాయి. అమెరికా ఆహార, వ్యవసాయ ఉత్పత్తుల వాణిజ్యానికి ఉన్న సుంకేతర అడ్డంకులను పరిష్కరించడానికి కూడా భారత్ అంగీకరించింది.

సాంకేతిక నిబంధనల అమలును సులభతరం చేసే ఉద్దేశంతో, అమెరికా, భారత్ పరస్పరం అంగీకరించిన రంగాల్లో తమ తమ ప్రమాణాలు, అంచనా పద్ధతుల గురించి చర్చించాలని నిర్ణయించాయి.

భారత్-అమెరికాలో ఏ దేశమైనా తాము అంగీకరించిన సుంకాల్లో ఏదైనా మార్పులు చేసినట్లయితే, దానికి ప్రతిగా అవతలి దేశం కూడా తన వాగ్దానాలను లేదా కట్టుబాట్లను మార్చుకోవచ్చు.

సరఫరా పటిష్టత, ఆవిష్కరణలను పెంపొందించడం కోసం ఆర్థిక భద్రతా సమన్వయాన్ని బలోపేతం చేసుకోవడానికి ఇరు దేశాలు అంగీకరించాయి. అశాస్త్రీయ ఆర్థిక విధానాలను ఎదుర్కోవడానికి పరస్పర చర్యలు చేపట్టడంతో పాటు, అంతర్గత, బాహ్య పెట్టుబడుల సమీక్షలు, ఎగుమతి నియంత్రణల విషయంలో సహకారం.

డిజిటల్ వాణిజ్యానికి ఆటంకంగా ఉన్న వివక్షాపూరితమైన లేదా భారమైన అడ్డంకులను పరిష్కరించుకోవడానికి ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయి. అలాగే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో భాగంగా పటిష్టమైన, ప్రతిష్టాత్మకమైన, పరస్పర ప్రయోజనకరమైన డిజిటల్ వాణిజ్య నిబంధనలను రూపొందించుకోవడానికి ఒక స్పష్టమైన మార్గాన్ని నిర్దేశించుకున్నాయి.

# మలేసియా ప్రధాని మోదీ పర్యటన

### ఘన స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు

### ప్రపంచ దేశాలు భారత్‌ను ఒక 'నమ్మకమైన భాగస్వామి'గా చూస్తున్నాయ్: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం)

ప్రపంచ దేశాలు భారత్‌ను తమ అభివృద్ధిలో ఒక "నమ్మకమైన భాగస్వామి"గా భావిస్తున్నాయని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. నమ్మకం అనేది భారత్‌కు బలమైన కరెన్సీగా మారిందన్నారు. ఇటీవల యూకే, ఈయూ, అమెరికా, యూఏఈ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్ తదితర దేశాలతో జరిగిన వాణిజ్య ఒప్పందాలే అందుకు నిదర్శనమన్నారు. రెండు రోజుల మలేసియా పర్యటనలో భాగంగా కౌలాలంపూర్‌లో భారత సంతతి ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. అమెరికాతో కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందం భారత్‌లోని రైతులకు, స్టార్టప్‌లకు, మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతీయ భాషలకు, మలేసియా అధికారిక భాష 'మలయ్'కు మధ్య ఉమ్మడి పదాలు చాలా ఉన్నాయని, ఇది ఇరుదేశాల మధ్య లోతైన అవగాహనకు నిదర్శనమని మోదీ గుర్తు చేశారు. మలేసియాలోని తమిళ సమాజం శతాబ్దాలుగా అక్కడి అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తోందని కొనియాడారు. భారత సంతతి కమ్యూనిటీ ఉన్న రెండో అతిపెద్ద దేశం మలేసియా అని తెలిపారు. తన ఈ పర్యటన ద్వారా ఆర్థికంగా, సాంస్కృతికంగా భారత్-మలేసియాల బంధం సరికొత్త శిఖరాలకు చేరుకోనుందని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు.

**మనల్ని ఆ రుచులు ఏకం చేశాయి!**

భారత సంతతి ప్రజలు ఉన్న రెండో అతిపెద్ద దేశం మలేషియా అని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. అలాగే ఇరు దేశాలను కలిపే అంశాలు చాలా ఉన్నాయని పేర్కొన్నారు. రాజధాని నగరం కౌలాలంపూర్‌లో ప్రధానికి ప్రవాస భారతీయులు 'సెలామత్ దటాంగ్ మోదీజీ' (స్వాగతం మోదీజీ) అంటూ నీరాజనాలు పలికారు. మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం ఆహ్వానం మేరకు వెళ్లిన మోదీకి అక్కడ అపూర్వ స్వాగతం లభించింది. విశేషమేమిటంటే, ఇద్దరు ప్రధానులు ఒకే కారులో ప్రయాణించి భారతీయ కమ్యూనిటీ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చేరుకోవడం ఇరు దేశాల మధ్య ఉన్న సాన్నిహిత్యాన్ని చాటిచెప్పింది.

"మనం కొచ్చిలో ఉన్నా, కౌలాలంపూర్‌లో ఉన్నా రోటీ కనై (మలబార్ పరోటా), కొబ్బరి, సుగంధ ద్రవ్యాలు, తెహ్ టారిక్‌ల రుచులు మనల్ని ఏకం చేస్తాయి" అంటూ ప్రధాని ఇరు దేశాల మధ్య ఉన్న సాంస్కృతిక సారూప్యతను గుర్తుచేశారు. మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం తనకు పాత స్నేహితుడని, ఆయన ప్రధాని కాకముందు నుంచే తమకు పరిచయం ఉందని మోదీ పేర్కొన్నారు. ఇబ్రహీంకు భారతీయ సంగీతం, ముఖ్యంగా దివంగత నటుడు ఎంజీఆర్ పాటలంటే ఎంతో ఇష్టమని, ఆయన ఒక మంచి గాయకుడని ప్రశంసించారు. ఇటీవల ఆయన పాడిన భారతీయ పాట వైరల్ అయిన విషయాన్ని సరదాగా ప్రస్తావించారు.

మలేషియాలో భారత సంతతి, ముఖ్యంగా తమిళ ప్రజలు శతాబ్దాలుగా నివసిస్తూ ఆ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావడం గర్వకారణమని మోదీ అన్నారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వంలో కీలక పదవుల్లో ఉన్న తమిళనాడుకు చెందిన ప్రముఖులను ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, మంత్రులు జైశంకర్, నిర్మలా సీతారామన్, ఎల్.మురుగన్‌లను ఆయన గుర్తుచేశారు.

**మలేసియాలో కొత్త భారతీయ కాన్సులేట్**

మలేషియాలో త్వరలోనే కొత్త భారతీయ కాన్సులేట్‌ను ప్రారంభించనున్నట్లు మోదీ శనివారం ప్రకటించారు. ఇది రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, గత ఏడాది భారత సంతతికి చెందిన మలేషియా పౌరులకు 'ఓవర్సీస్ సిటిజన్‌షిప్ ఆఫ్ ఇండియా' (ఓసీఐ) కార్డ్ అర్హతను ఆరో తరానికి విస్తరిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన 'చారిత్రాత్మక నిర్ణయం'గా అభివర్ణించారు.

మలేషియా విద్యార్థులు భారతదేశంలో చదువుకోవడానికి వీలుగా ఆయన 'తిరువళ్లువర్ స్కాలర్‌షిప్‌లను' కూడా ప్రవేశపెట్టారు. "మేము ఇండియన్ స్కాలర్‌షిప్స్ ట్రస్ట్ ఫండ్‌కు మద్దతు ఇస్తున్నాము. ఇప్పుడు, విద్యార్థులు భారతదేశంలో చదువుకోవడానికి తిరువళ్లువర్ స్కాలర్‌షిప్‌లను కూడా ఇవ్వనున్నాం. అలాగే 'నో ఇండియా ప్రోగ్రామ్'లో మీరు పాల్గొనాలని మేము ఆశిస్తున్నాము. మలేషియాలో త్వరలోనే కొత్త భారత కాన్సులేట్‌ను ప్రారంభించనున్నామని మీకు తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. ఇది మనల్ని మరింత దగ్గర చేస్తుంది' అని ప్రధాని అన్నారు.

మలేషియాలోని భారతీయ ప్రవాసుల గొప్ప వారసత్వం, వారి పోరాట పటిమ, వారి సహకారాన్ని గౌరవిస్తూ ఏర్పాటు చేసిన 'పర్సన్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్ (పీఐఓ) హిస్టరీ అండ్ హెరిటేజ్ ఎగ్జిబిషన్'ను కూడా ప్రధాని సందర్శించారు. దీనిని ఒక 'స్ఫూర్తిదాయక నివాళి'గా పేర్కొన్నారు.

## రేవంత్ ఎప్పటికీ కాంగ్రెస్ మనిషి కాదు

నిజామాబాద్, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం):



'కాంగ్రెస్, బీజేపీది మిలీ జులీ బంధం. బీఆర్ఎస్‌ను ఖతం చేసేందుకు ఆ రెండు పార్టీలు జట్టుకట్టి పని చేస్తున్నాయి. వీళ్లకు భయపడే ముచ్చటే లేదు. బీఆర్ఎస్ ముమ్మాటికీ సెక్యులర్ పార్టీ. మేం ఎవరికీ భయపడబోము. హిందూ ముస్లింలను కేసీఆర్ రెండు కండ్లలా చూసుకున్నారు' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు చెప్పారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ, బిచ్కుంద, ఎల్లారెడ్డితోపాటు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. బాన్సువాడలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో శనివారం జరిగిన కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ ప్రసంగించారు. రేవంత్‌రెడ్డి ఎంగిలి మెతుకుల కోసమే ఇక్కడి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి పార్టీ మారాడని ఆరోపించారు. పార్టీ ఫిరాయింపుపై స్పీకర్‌కు ఫిర్యాదు ఇస్తే తాను ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని సిగ్గులేకుండా పోచారం చెప్పుకొన్నారని తెలిపారు. ఒకవేళ బీఆర్ఎస్‌లో ఉంటే ఎన్నికల ప్రచారంలో ఇప్పుడు నా పక్కన ఉండాలి కదా? ఎక్కడికి వెళ్లాడంటూ పోచారంను కేటీఆర్ ప్రశ్నించారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యుల సీట్లలో కాకుండా వేరే చోట ఎందుకు కూర్చున్నావని అడిగితే.. బాత్‌రూమ్ పోయేందుకు సులువుగా ఉంటుందని సీటు మారానంటూ పోచారం సమాధానం ఇచ్చుకున్నాడని ఎద్దేవా చేశారు.




## వేడెక్కుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారం

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం)

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం పీక్స్ కు చేరుకుంది. ప్రధాన పార్టీల మధ్య పరస్పరం మాటల ఫిరంగులు పేలుతున్నాయి. ప్రచార పర్వం నువ్వా నేనా అన్నట్లుగా సాగుతున్న వేళ బీజేపీ, ఎంఐఎం, మాజీ మంత్రి హరీశ్ రావుపై కాంగ్రెస్ పార్టీ ఎస్ఈసీకి ఫిర్యాదు చేసింది. ఎస్ఈసీ మార్గదర్శకాలను ఉల్లంఘించారంటూ ఇవాళ టీ కాంగ్రెస్ ఎలక్షన్ కమిషన్ కో ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ పి.రాజేశ్ కుమార్ ఇవాళ స్టేట్ ఎలక్షన్ కమిషన్ రాణి కుముదినికి లేఖ రాశారు. ఈ నెల 4వ తేదీన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ మీటింగ్ కు మహబూబ్ నగర్ లోని ఎంవీఎస్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్, 6వ తేదీన ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ నిజామాబాద్ మీటింగ్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ బోధన్ గ్రౌండ్ లో ఏర్పాటు చేశారని ఇది ఎస్ఈసీ మార్గదర్శకాలకు విరుద్ధం అని పేర్కొన్నారు. ఎస్ఈసీ గైడ్ లైన్స్ ప్రకారం విద్యా సంస్థలు లేదా వాటి ప్రాంగణాలను రాజకీయ ప్రచారాలు, సభల కోసం ఉపయోగించరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ మున్సిపల్ ఎన్నికలు 2026 సందర్భంగా ప్రజాసభలు నిర్వహించేందుకు లేదా ప్రచారం చేసేందుకు రిటర్నింగ్ ఆఫీసర్ లేదా ఎన్నికల అధికారులు ఎలా అనుమతులు ఇవ్వడంపై సందేహాలు ఉన్నాయని ఫిర్యాదు చేశారు. ఎస్ఈసీ మార్గదర్శకాలను ఉల్లంఘించించి అనుమతులు ఇచ్చిన రిటర్నింగ్ ఆఫీసర్లు / ఎన్నికల అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డబ్బులు తీసుకుని ఓట్లు వేయమన్నారని:ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇటీవల పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్, జిన్నారం మున్సిపాలిటీల్లో పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లఘించిరాని రాజేశ్ కుమార్ మరో లేఖను రాశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి డబ్బులు తీసుకుని బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని హరీశ్ రావు ఓటర్లను కోరారని ఆరోపణలు ఉన్నాయని ఇది ఓటర్లను లంచం ఇచ్చి ప్రభావితం చేసే ప్రయత్నంగా, ఎన్నికల ప్రక్రియను దెబ్బతీసే చర్యగా స్పష్టం అవుతున్నదన్నారు. ఇలాంటి చర్యలు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను బహిరంగంగా దిక్కరించడం మాత్రమే కాకుండా న్యాయమైన ఓటు హక్కును కూడా దెబ్బతీస్తాయన్నారు. అందువల్ల ఎంసీసీని ఉల్లంఘించిన ఎన్నికల సమగ్రతను ప్రమాదంలోకి నెట్టిన హరీశ్ రావుపై చక్షణమే చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు.

## కెసిఆర్‌పై చర్యలు తీసుకుంటే
# అడ్డుకున్నదెవరు

**మొదటి పేజీ తరువాయి...**



కేసీఆర్ కుటుంబం ఏకమయ్యాయని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్, కాంగ్రెస్.. ఎవరు అధికారంలో ఉంటే వారు మజ్లిస్‌ను ప్రసన్నం చేసుకుంటున్నారని ఆరోపించారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తమను విమర్శించే ముందు సీఎం రేవంత్ ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. రేవంత్ తనను కల్వకుంట్ల కిషన్ రావు అని విమర్శించారని.. తానెలా కల్వకుంట్ల కిషన్ రావు అవుతాను? అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడాల్సిన అవసరం తనకు ఎందుకుంటుందని నిలదీశారు. పనికిరాని, పసలేని ఆరోపణలు చేయడం రేవంత్ రెడ్డికి బాగా అలవాటైందని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. రేవంత్ చెత్త విమర్శలకు తాను చాలాసార్లు కౌంటరిచ్చానని అన్నారు. మళ్లీ మళ్లీ ఆయన పిచ్చి ప్రేలాపనలు చేయొద్దని.. ఈ విషయాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కేంద్రంపై అనవసరంగా మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి నాడు ఇందిరాగాంధీని గెలిపిస్తే.. ఆ జిల్లా ప్రజలకు, తెలంగాణకు ఆమె ఏం చేశారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని కిషన్ రెడ్డి వివరించారు. తమ ఎంపీలకు మోదీ సమ ప్రాధాన్యం ఇస్తారని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత కేంద్రం తెలంగాణకు ఏం చేసిందో చెబుతామని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వచ్చే అంశంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉందని కిషన్ రెడ్డి తెలిపారు.

## చెత్త, జంతు వ్యర్థాలతో...
# మురికికూపంలా మేడారం

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం)

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర వైభవంగా ముగిసింది. అయితే, కోట్లాదిగా తరలివచ్చిన భక్తులు వెనుదిరిగిన అనంతరం మేడారం పరిసరాలు టన్నుల కొద్దీ చెత్తతో నిండిపోయాయి. ఈ వ్యర్థాలను తొలగించడం ఇప్పుడు అధికార యంత్రాంగానికి, పారిశుద్ధ్య సిబ్బందికి పెను సవాల్‌గా మారింది.

మేడారంతో పాటు కన్నెపల్లి, నార్లాపూర్, కొంగల గట్టు వంటి ప్రాంతాల్లో దాదాపు 3 వేల టన్నుల చెత్త పేరుకుపోయినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా జంతు, కోళ్ల వ్యర్థాలు కుళ్లిపోవడంతో ఆ ప్రాంతమంతా తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. ఈ నేపథ్యంలో సుమారు 6 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు యుద్ధప్రాతిపదికన శుభ్రతా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు.

అయితే, ఈ పనుల్లో పాల్గొంటున్న కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "రోడ్లు, ప్లాస్టిక్ క్లీనింగ్ అని చెప్పి ఇక్కడికి తీసుకొచ్చారు. కానీ ఇక్కడ జంతువుల తోళ్లు, తలకాయలు, కోళ్ల వ్యర్థాలు గుట్టలుగా పడి ఉన్నాయి. వాటిని చూస్తుంటేనే వాంతులు వస్తున్నాయి. ఇంత గలీజు పని మేమెప్పుడూ చేయలేదు" అని కొందరు కార్మికులు వాపోయారు. అమ్మవార్ల దయతోనే ఈ పని చేస్తున్నాం అని వారు కన్నీటిపర్యంతమయ్యారు.

జాతరలో పోగైన వ్యర్థాల్లో దాదాపు 48 శాతం ప్లాస్టిక్, గాజు సీసాల వంటివి ఉండటం ఆందోళన కలిగిస్తోంది. సుమారు 100 టన్నుల ఖాళీ బాటిళ్లలో



చాలా వరకు పగిలిపోయి ప్రమాదకరంగా మారాయి. మిగిలిన 52 శాతం బియ్యం, బెల్లం వంటివి భూమిలో కలిసిపోయేవిగా ఉన్నాయి. ప్రస్తుతం ఈ వ్యర్థాలను వేరు చేసి, మేడారం ప్రాంగణాన్ని శుభ్రపరిచే పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

# మైలార్దేవ్‌పల్లి యూపీహెచ్ సీ స్థానికంగానే ఉండాలి

## కాంగ్రెస్ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ ఖాదర్

**బుద్వేల్, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం)**

మైలార్దేవుపల్లి లో అద్దె భవనంలో కొనసాగుతున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్ సీ) ను కాటేదాన్ కు తరలించవద్దని, మైలార్దేవుపల్లి లో ఉన్న ప్రభుత్వ భవనాన్ని చూసి అందులో కొనసాగించాలని టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ ఖాదర్ కోరారు. ఇదే విషయమై రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ను మైలార్దేవుపల్లి బస్తీ ప్రజలతో శనివారం కలసి వినతి పత్రం అందజేశారు. అనంతరం మహ్మద్ ఖాధర్ మాట్లాడుతూ, మైలార్దేవుపల్లి, ఉడంగడ్డ, వినాయక్నగర్, మొఘల్స్ కాలనీ తదితర బస్తీల ప్రజలకు ప్రస్తుతం ఉన్న యూపీహెచ్ సీ సౌకర్యంగా, దగ్గరగా ఉందన్నారు. ఆ హెల్త్ సెంటర్ ను కాటేదాన్ కు తరలిస్తే ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అందుకే మైలార్దేవుపల్లి యూపీహె చ్ సీ ని స్థానికంగానే ఉండేటట్లు చూడాలన్నారు. దానికి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వ భవనం ఎక్కడ ఉందో చూస్తానని హామీ ఇచ్చారన్నారు. ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ను కలసిన వారిలో మైలార్దేవుపల్లి కి చెందిన మోహిసిన్, మతీన్, మక్బూల్, అజీజ్, వజీద్, జాకీర్, రఫీక్, సుభాన్, రషీద్, నూరుల్లా, బాబా షరీఫ్, సికిందర్, శంషేర్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ కు మైలార్ దేవుపల్లి ప్రజలతో కలిసి వినతి పత్రం అందచేస్తున్న కాంగ్రెస్ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ ఖాదర్

## నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలు

**బుద్వేల్, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం)**




విద్యార్థులు చేసిన ప్రదర్శనలను తిలకిస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

సైన్స్ ఫెయిర్ లు నిర్వహించడం వల్ల విద్యార్థులలో శాస్త్ర సాంకేతిక, పరిశోధనల పట్ల చిన్న నాటి నుంచే ఆసక్తి పెరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ ప్రకాశ్ గౌడ్ అన్నారు. కాటేదాన్ శాంతినగర్ లోని రవి బ్రిలియంట్ హై స్కూల్ లో శనివారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ విద్యార్థులు చేసిన ప్రదర్శనలను తిలకించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు ఎదిగి సమాజం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అత్యంత పేద కుటుంబంలో జన్మించి మిస్సెల్ మ్యాన్ గా దేశానికి గొప్ప శాస్త్రవేత్తగా, రాష్ట్ర పతి గా సేవలందించిన డాక్టర్ ఎపిజే అబ్దుల్ కలాం ను నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్ఆర్ కస్తూరి భాయి, కరస్పాండెంట్ ఎస్ ఆర్ రజనీకాంత్ తో పాటు స్థానిక నాయకులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు. గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## దళిత జాతికి తల్లిలాంటిది రమాబాయి అంబేద్కర్

**బుద్వేల్, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం):**




రమాభాయి అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు

రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ 128వ జయంతిని శనివారం రాజేంద్రనగర్ దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె త్యాగం, చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమం లో దళిత సంఘాల నాయకులు పోతురాజు యాదయ్య, మంత్రి చంద్రశేఖర్, పచ్చ నర్సింగ్ రావు, పత్యార నరసింహ, గొడుగు సంజీవ, పి.రాజు తో పాటు పలువురు దళిత సఘాల నాయకులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా ఉప్పర్ పల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి 14వ వార్షిక బ్రహోత్సవాలు

**బుద్వేల్, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం)**



శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఆలయ ధర్మ కర్తలు సామ భూపాల్ రెడ్డి, సామ యమునా రెడ్డి లు పూజలలో పాల్గొన్న భక్తులు

ఉప్పర్ పల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి 14వ వార్షిక బ్రహోత్సవాల సందర్భంగా శనివారం దేవాలయంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. ఆలయ ధర్మకర్త, టీడీపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ భూ పాల్ రెడ్డి, ఆయన సతీమణి సామ యమునారెడ్డి ల ఆధ్వర్యంలో బ్రహోత్సవాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ తో పూజా కార్యక్రమాలు ప్రారంభమైనాయి. అనంతరం విష్వక్సేన పూజ, అభిషేకాలు, నీరాజనం, మంత్ర పుష్పం, బుత్విక‌వరణం, రక్షాభందనం, అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణం, అర్చన, సహస్రనామార్చన, ఎదుర్కోలు ఉత్సవాలు నిర్వహించారు. విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బ్రహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ సామ భూపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## నెల 12న నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి : కన్యగారి నర్సింహారెడ్డి

**బుద్వేల్, ఫిబ్రవరి 7(ప్రభాత ఉదయం) :**



కాటేదాన్ పారిశ్రామిక వాడలో కార్మికులకు కర పత్రాలను పంపిణీ చేస్తున్న కన్యాగారి నరసింహ రెడ్డి, తదితరులు

నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసి కార్మికులు గతంలో సాధించుకున్న కార్మిక చట్టాలను అమలు చేయాలని కోరుతు ఈ నెల 12న నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మెను కాటేదాన్ పారిశ్రామిక వాడలోని కార్మికులందరు విధులను బహిష్కరించి విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయుసీ) రాష్ట్ర కోశాధికారి కన్యగారి నర్సింహ్మారెడ్డి కోరారు. ఇదే విషయమై శనివారం కాటేదాన్ పారిశ్రామిక వాడలో కార్మిక సంఘం నాయకులు జి.సత్యం, రాంచంద్రయ్య, సాబీర్, పాండు, సుధాకర్, వాణి, మౌనిక, మునేశ్వరీ లతో కలసి కాటేదాన్ లో కార్మికులను కలసి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్మికులు పోరాడి సాదించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి కేం ద్రంలోని ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను అమలులోకి తీసుకువచ్చిందన్నారు. దీని వల్ల పెట్టుబడి దారులకు, పారిశ్రామిక వేత్తలకు లాభం చేకూరేవిదంగా ఉందన్నారు. అందుకే ఫిబ్రవరి 12న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయడానికి ప్రతి కార్మికుడు కలిసి రావాలన్నారు.




సీ ఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## క్రీడలలో విద్యార్థులను అగ్రగామిగా తీర్చిదిద్దాలి: ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్

**బుద్వేల్, ఫిబ్రవరి 7(ప్రభాత ఉదయం):**

కీడలలో ప్రావీణ్యం ఉన్న విద్యార్థులను ప్రోత్సహించి వారిని తీర్చిదిద్ది తెలంగాణ రాష్ట్రానికి మంచి క్రీడాకారులను అందించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. శనివారం శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన రాజేంద్రనగర్ నియోజకవర్గ సాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ముఖ్యమం త్రి ఎ రేవంత్ రెడ్డి క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తు ఎన్నారన్నారు. క్రీడలు విద్యార్థుల మానసిక వికాసానికి దోహద పడుతాయని, అదే సమయంలో వారు ఆరోగ్యంగా ఉండటానికి ఎంతగానో లఉపయోగపడతాయన్నారు కబడ్డీ, ఖోఖో లో రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ శనివారం శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలలో కబడ్డీ లో రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికలు ప్రధమ స్థానంలో నిలిచారు. ఖోఖోలో రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రధమ స్థానంలో నిలిచి బహుమతులు గెలచుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ తహసీల్దార్ బొమ్మ రాములు, రాజేంద్రనగర్, గండిపేట్, శంషాబాద్ ఎంఈఓలు శంకర్ రాథోడ్, సునీల్, లక్ష్మణ్ నాయక్లలు, శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు భూక్యా శ్రీను నాయక్, సీఎం కప్ రాజేంద్రనగర్ జోనల్ ఇంచార్జి గాంగ్య నాయక్, శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పడమటి శ్రీధర్ రెడ్డి , గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి శంకర్. నాయకులు ఎం ప్రభాకర్ రెడ్డి , పి. జీవన్ దాస్, రణ ధీర్ రెడ్డి, రమేశ్, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు సునీత, ఉపాధ్యాయ లు సుదర్శన్. నర్సింహ్మా చారి, సరళమ్మ, డాక్టర్ రూపాదేవి, జనార్ధన్ చారి, పిజికల్ డైరెక్టర్లు జ్యోతి, జ్యోత్స్న, పుష్పలత, రంగారెడ్డి, ఉదయలక్ష్మీ, పద్మ, సుధాకర్, ప్రసాద్. పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండు గంజాయిని తరలిస్తున్న ముగ్గురు యువకులు అరెస్ట్

**బుద్వేల్, ఫిబ్రవరి 7(ప్రభాత ఉదయం)**



గంజాయి తరలిస్తూ పోలీసులకు పట్టుబడ్డ యువకులు

ద్విచక్ర వాహనంపై ఎండు గంజాయి ని తరలిస్తున్న మ ఎగ్గురు యువకులను టాస్క్ ఫోర్స్ పోలీసులు, అత్తాపూర్ పోలీసులు కలసి శుక్రవారం పట్టుకున్నారు. వారి నుంచి కిలోన్నర ఎండు గంజాయి, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వివరాలను అత్తాపూర్ ఇన్స్పెక్టర్ కె నాగేశ్వర్ రావు వెల్లడించారు. చింతల్మెట్ సులేమాన్ నగర్ కు చెందిన బైక్ మెకానిక్ ముబీన్ అలియాస్ నిజాం సర్కార్ (29), తాడ్ బన్ బ్యాంక్ కాలనీ కి చెందిన గంజాయి సరఫరా చేసే సాద్ జాహేద్ యామని అలియాస్ మహ్మద్ (26), షాలిబండ అలీనగర్ నివాసి మెకానిక్ గా పనిచేసే అయూబ్ ఖాన్ (23) లు స్నేహితులు. వీరు ముగ్గురు శుక్రవారం సాయంత్రం సులేమాన్ నగర్ లో ద్విచక్ర వాహనంపై గంజాయి ని తరలిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు, అత్తాపూర్ పోలీసులు వారిని అరెస్ట్ చేసి వారి నుంచి కిలోన్నర ఎండు గంజాయి, నాలుగు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించారు.




సీసీ కెమెరాల ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## జిల్లా పరిషత్ పాఠశాలలో 44 సీసీ కెమెరాలు

### స్వంత ఖర్చులతో ఏర్పాటు చేయించిన పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పడమటి శ్రీధర్ రెడ్డి

**బుద్వేల్, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం)**

శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పడమటి శ్రీధర్ రెడ్డి తన స్వంత ఖర్చులతో రూ. 2లక్షలు విలువ చేసే 44 సీసీ కెమెరాలను పాఠశాలలో ఏర్పాటు చేయించారు. ఆ సీసీ కెమెరాలను శనివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, రాజేంద్రనగర్ తహసీల్దార్ బి రాములు, ఎంఈఓ శంకర్ రాథోడ్ ల సమక్షంలో ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల 28 తరగతి గదులలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. విద్యార్థులను గమనించడానికి ఈ సీసీ కెమెరాలు దోహదపడతాయన్నారు. అదే మాదిరిగా పాఠశాల మైదానంలో 16సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా పాఠశాలలో ఎక్కడ ఎమి జరిగినా ఇట్టే తెలిసిపోతుందన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన పడమటి శ్రీధర్ రెడ్డిని ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు భూక్య శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ప్రొఫెసర్ ప్రభు ఎల్ పింగళి




వ్యవసాయ విశ్వవిద్యాలయం

## ఈ నెల 9 వ తేదీ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మెగా స్నాతకోత్సవం

### అంతర్జాతీయ వ్యవసాయ నిపుణులు ప్రభు పింగళి కి గౌరవ డాక్టరేట్ :

### ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

**బుద్వేల్, ఫిబ్రవరి 7(ప్రభాత ఉదయం) :**


ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం లో ఫిబ్రవరి 9 వ తేదీ న మెగా స్నాతకోత్సవం నిర్వహించనున్నట్లు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ప్రకటించారు. మూడేళ్లు గా పెండింగ్ లో ఉన్న 56,57,58 స్నాతకోత్సవాలని ఒకే సారి రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయం కులపతి విష్ణుదేవ్ వర్మ అధ్యక్షతన పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని జానయ్య వివరించారు.దీనికి అంతర్జాతీయ వ్యవసాయ రంగ నిపుణులు ప్రభు పింగళి ముఖ్య అతిధిగా హాజరయ్యి స్నాతకోత్సవ ఉపన్యాసం ఇవ్వనున్నారని జానయ్య తెలిపారు. ఈ మెగా స్నాతకోత్సవం లో 2,135 మంది అండర్ గ్రాడ్యుయేట్స్ కి, 480 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్స్ కి, 129 మంది పీ హెచ్ డీ లకు పట్టాలు ప్రధానం చేయనున్నామని ఆయన తెలిపారు. అదే విధంగా 64 మంది అండర్ గ్రాడ్యుయేట్స్ కి, 26 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్స్ కి, ఆరుగురు పీ హెచ్ డీ అభ్యర్థుల కి బంగారు పతకాలు అందచేయనున్నట్లు జానయ్య పేర్కొన్నారు.

**ప్రభు పింగళి కి గౌరవ డాక్టరేట్ :**

ముఖ్య అతిధి గా హాజరు కానున్న ప్రభు పింగళి ప్రస్తుతం అమెరికా లోని కార్నెల్ యూనివర్సిటీ లోని ఇంటర్నే షనల్ డెవలప్ మెంట్ ఎ కనమిక్స్ విభాగం లో ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారని జానయ్య తెలిపారు. టాటా- కార్నెల్ ఇనిస్టిట్యూట్ ఫర్ అగ్రికల్చర్ అండ్ న్యూట్రీషన్ వ్యవస్థాపక సంచాలకులు కూడా అయిన ప్రభు పింగళి గతం లో ఇక్రి సాట్ గవర్నింగ్ బోర్డ్ చైర్ గానూ, గేట్స్ ఫౌండేషన్ లోని అగ్రికల్చర్ డెవ లెపమెంట్ విభాగానికి డిప్యూటీ డైరక్టర్ గానూ, యునైటెడ్ నేషన్స్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ సంచాలకులు గానూ, ఫిలిప్పైన్స్ లోని అంతర్జాతీయ వరి సంస్థ లోనూ, ఇతర అనేక సంస్థల లోనూ ప్రభు పింగళి కీలక బాధ్యతలు నిర్వహించారని జానయ్య వివరించారు. ఈ మెగా స్నాతకోత్సవం లో ప్రభు పింగళి ని గౌరవ డాక్టరేట్ తో సత్కరించనున్నట్లు అల్దాస్ జానయ్య ప్రకటించారు.

## నేడు గగన్ పహాడ్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 7(ప్రభాత ఉదయం)**



గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో 11 కె.వి లైన్,ట్రీ కటింగ్ పనుల నిర్వహణ నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ పి హర్షవర్ధన్ తెలిపారు. ఈ సబ్స్టేషన్ పరిధిలో 10:00 గంటల నుండి. నుండి 14:00 గంటల వరకు మెట్రో మాల్ ఫీడర్ పరిధిలో మెట్రో మాల్ గగన్‌పహాడ్ విల్, ఎస్సీ కాలనీ, కయ్యూమ్ వెంచర్, కరాచీ బేకరీ, గోషాల ప్రాంతాలలో10:00 గంటల నుండి. 14:00 గంటల వరకు, పిలికాన్ రబ్బర్ ఫీడర్ పరిధిలో పుకత్‌నగర్, పారిశ్రామిక ప్రాంతం, 10:00 గంటల నుండి వెలువడుతుంది. 14:00 గంటల వరకు ఆర్ ఇ సి ఫీడర్ పరిధిలోని ఆర్ఇసి, బుద్వేల్ రైల్వే స్టేషన్ బస్తి, పరివార్ దాబా, ప్రెస్టీజ్, డైమండ్ కాంట ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అసిస్టెంట్ ఇంజనీర్ పి హర్ష వర్ధన్ వివరించారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# మొయినాబాద్ మున్సిపల్ చైర్మన్ స్థానం కైవసం చేసుకుంటాం: ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

### ముర్తుజగూడలో ఇంటింటికి ప్రచారం నిర్వహించిన ఎంపీ కొండా .. మొయినాబాద్ లో కమల వికాసం

**మొయినాబాద్, ఫిబ్రవరి 7(ప్రభాత ఉదయం)**

మొయినాబాద్ మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకోవటం ఖాయమని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని మూర్తుజా గూడ 12 వ వార్డులో కౌన్సిలర్ బిజెపి అభ్యర్థి మాదాపురం శ్రీకాంత్ ను గెలిపించాలని ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... మధ్యాహ్నం లో ఎక్కడికి వెళ్ళినా కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలు ఎంతో అభిమానిస్తున్నారని ఆయన చేస్తున్న దేశ ప్రగతి, సంక్షేమ పథకాలను కోరుకుంటున్నారన్నారు. బిజెపి తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అందుకోసం ప్రజలు ఆలోచించి కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో శ్రీకాంత్ ను గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సందీప్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మేకల వనితారెడ్డి, సీనియర్ పార్టీ నాయకులు విఠల్ స్,సోల్కర్ రెడ్డి ,హరి కిషన్ జి, మల్లేష్ చారి , బాలకృష్ణ బండారి, అంబిక,రాకేష్ గౌడ్,శివ,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మూర్తుజా గూడలో బిజెపి అభ్యర్థి శ్రీకాంత్ గెలుపు కోసం ప్రచారం చేస్తున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



మూర్తుజాగూడలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ కమలం గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి శ్రీకాంత్ గెలిపించాలని ప్రచారం చేస్తున్న బిజెపి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి వనితారెడ్డి



# ఇస్నాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### అధికారంలో ఉన్న ఇందిరమ్మ రాజ్యానికే ప్రజలు మద్దతు ఇవ్వాలని సత్యం శ్రీరంగం పిలుపు

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం)**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో టీపీసీసీ అధికార ప్రతినిధి, ఇస్నాపూర్ మున్సిపాలిటీ కో ఆర్డినేటర్ డా. సత్యం శ్రీరంగం పాశమైలారంలో ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని అనంతరం 19వ వార్డు అభ్యర్థి లచ్చగౌని సరిత, సుధాకర్ గౌడ్, 20వ వార్డు అభ్యర్థి జ్యోతి లక్ష్మారెడ్డి కి మద్దతుగా పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రతి ఇంటికీ సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని, గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్టంలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ముక్యంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్లలోపు గృహాలకు ఉచిత విద్యుత్, అర్హులైన రైతులకు రూ. 2లక్షలలోపు రుణమాఫీ, కొత్త రేషన్ కార్డులు, రూ. 500 లకే వంట గ్యాస్ వంటి సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగింది అన్నారు. ముఖ్యంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, భవాని గౌడ్, టి. శ్రీనివాస రెడ్డి, మోతే రాములు, శంకర్, సిహెచ్ రాములు, ఈశ్వర్, కృష్ణ రాజపుత్, గోవింద్, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# తుఫ్రాన్ మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయం

### టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా తూప్రాన్ మున్సిపాలిటీకి అడ్వైజర్ గా టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ విచ్చేసి మున్సిపాలిటీలోని 12, 13, 14, 15 వార్డులకు అభ్యర్థులుగా ఉన్న స్వప్న, రాధికా శ్రీనివాస్, సబితా నగేష్, అన్నపూర్ణ తదితర అభ్యర్థుల విజయానికి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి తూప్రాన్ మున్సిపాలిటీ కైవసం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి దినేష్ కుమార్, ఘంటా శ్రీనివాస్ గౌడ్, స్థానిక నాయకులు, ఎలక్షన్ రెడ్డి నందాల శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 5వ సౌత్ జోన్ నేషనల్ సూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్ ఫిబ్రవరి 2026కు గద్వాల్ మైనారిటీ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎంపిక

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 7(ప్రభాత ఉదయం)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో ఆదివారం జరుగబోయే నేషనల్ సౌత్ జోన్ సూటింగ్ బాల్ కు గద్వాల్ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని సౌజన్య ఎంపికయ్యారు.



నేషనల్ సౌత్ జోన్ సూటింగ్ బాల్ కు ఎంపికైన సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ భవాని, వ్యాయామ ఉపాధ్యాయురాలు రాధ విద్యార్థిని అభినధించారు.



# పోలీసుల ఆరోగ్యంపై సెమినార్:

### బాలానగర్ పీఎస్‌లో 'స్ట్రోక్' అవగాహన సదస్సు

### స్ట్రోక్ వచ్చిన మొదటి కొన్ని గంటలు అత్యంత కీలకం

### సకాలంలో చికిత్స అందిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చు

### ఆహారపు అలవాట్లు, క్రమం తప్పని వ్యాయామం, సరైన విశ్రాంతి ద్వారా స్ట్రోక్ ను అరికట్టవచ్చు

### ఆర్ఎన్‌సీ హాస్పిటల్ ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ సి. రమేష్

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం)**

నిరంతరం పని ఒత్తిడిలో ఉండే పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆర్ఎన్‌సీ హాస్పిటల్ ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ సి. రమేష్ సూచించారు. శనివారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులకు 'స్ట్రోక్ (పక్షవాతం) – నివారణా మార్గాల' పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

**ఒత్తిడితోనే ముప్పు.. నిపుణుల హెచ్చరిక:**

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ఎదుర్కొనే మానసిక, శారీరక ఒత్తిడి వారిని స్ట్రోక్ బారిన పడేలా చేసే ప్రమాదం ఉందని డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక అంశాలను వివరించారు. స్ట్రోక్ వచ్చే ముందు కనిపించే ప్రాథమిక సంకేతాలను ఎలా గుర్తించాలో వివరించారు. స్ట్రోక్ వచ్చిన మొదటి కొన్ని గంటలు అత్యంత కీలకమని, సకాలంలో చికిత్స అందిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని తెలిపారు. ఆహారపు అలవాట్లు, క్రమం తప్పని వ్యాయామం, సరైన విశ్రాంతి ద్వారా స్ట్రోక్ ముప్పును ఎలా అరికట్టవచ్చో వివరించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ సిఐ నర్సింహా రాజు మాట్లాడుతూ సిబ్బంది ఫిట్‌నెస్‌పై ఇటువంటి అవగాహన సదస్సులు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. ఈ సదస్సులో ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, జిన్నోవా బయోఫార్మ ప్రతినిధులు నవీన్, ప్రశాంత్, ఆర్ఎన్‌సీ హాస్పిటల్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీడిన హత్య కేసు మిస్టరీ

### పాత కక్ష నేపథ్యంలో యువకుడి హత్య,నిందితుడి అరెస్ట్

**పటాన్ చెరు, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం):**



గత బుధవారం ఖాజీపల్లి శివారు ప్రాంతంలో జరిగిన గుర్తు తెలియని వ్యక్తి హత్య కేసులో మిస్టరీ వీడింది. మద్యం మత్తులో మొదలైన గొడవ, పాత కక్ష చివరకు ఒక యువకుడి ప్రాణం తీసిందని పోలీసులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఖాజిపల్లి గ్రామంలోని జీఎంఆర్ కాలనీ ప్రాంతంలో కలకలం రేపిన ఈ హత్య కేసును బొల్లారం పోలీసులు కేవలం రెండు రోజుల్లోనే ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను బొల్లారం పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎం రవీందర్ రెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేశారు. నేపాల్‌కు చెందిన దీపన్ తప (26) అనే యువకుడు ఈ నెల 4వ తేదీన ఖాజిపల్లి గ్రామం జీఎంఆర్ కాలనీ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో తీవ్ర రక్తస్రావంతో శవమై కనిపించాడని తెలిపారు.స్థానికులు ఇచ్చిన సమాచారంతో వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు, ఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసు దర్యాప్తు లో అమీన్‌పూర్ డీఐ సత్యనారాయణ, పటాన్‌చెరు డీఐ రాజు వారి సిబ్బంది అందించిన సహకారంతో, సీసీ కెమెరా దృశ్యాలు మరియు సాంకేతిక ఆధారాల సాయంతో గొల్లగూడెంకు చెందిన వరకంటి దిలీప్ (26)ను నిందితుడిగా గుర్తించి, శుక్రవారం మధ్యాహ్నం అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. పోలీసుల విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడని, నిందితుడు దిలీప్ మరియు మృతుడు దీపన్ తప గతంలో స్నేహితులని, ఒకసారి మద్యం తాగే సమయంలో జరిగిన గొడవ వల్ల దీపన్ పై దిలీప్ పగ పెంచుకున్నాడని విచారణలో తేలిందని చెప్పారు. పథకం ప్రకారమే ఈ నెల 3వ తేదీ రాత్రి, మద్యం తాగుదామని దీపన్‌ను నమ్మించి దిలీప్ తన స్కూటీపై నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అక్కడ ఇద్దరూ కలిసి మద్యం సేవించిన తర్వాత, దీపన్ మత్తులోకి జారుకోగానే దిలీప్ ముందస్తు పథకం ప్రకారం రాయితో తలపై బలంగా కొట్టి హత్య చేసాడని తెలిపారు. అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా మృతుడి ఫోన్‌ను దారిలో విసిరేసి అక్కడి నుంచి పారిపోయాడు. కేసును ఛేదించడంలో చురుగ్గా వ్యవహరించిన అధికారులను, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించినట్లు, నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ ఎం రవీందర్ రెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపిలకు బుద్ధి చెప్పండి

### గడ్డపోతారం రోడ్డు షో లో మాజీ మంత్రి హరీష్ రావు

**పటాన్ చెరు, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం):**



ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయాలని మాజీ మంత్రి హరీష్ రావు కోరారు.మున్సిపల్ ఎన్నికల్లో అబద్ధాలు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్, బిజెపి పార్టీలకు బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు.శనివారం గడ్డపోతారం మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్డు షో నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి పార్టీ లు రెండు ఒకటేనని, కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పటాన్ చెరు ఎమ్మెల్యే సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి, పటాన్ చెరు బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి ఆదర్శ్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి,, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులు, స్థానిక సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం





### మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కే ఓటు వెయ్యండి

### నీలం మధు ముదిరాజ్, కాటా శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరు, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం):**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రతి కుటుంబ అభివృద్ధి సంక్షేమం కోసం పనిచేస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు.శుక్రవారం జిన్నారం మున్సిపాలిటీ జంగంపేట, జిన్నారం, మంగంపేట్, ఊట్ల, నల్తూర్ గ్రామాల పరిధిలోని వివిధ వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మీకు కావాల్సిన అభివృద్ధి సంక్షేమం బాధ్యత మేము తీసుకుంటామని హామీ ఓటర్లకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమం, అభివృద్ధి చేయాలనే తలంపుతో ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ ప్రతి ఒక్కరికి సంక్షేమాన్ని అందించేందుకు కృషి చేస్తుందని కొనియాడారు. మహా లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ఉచిత బస్ ప్రయాణం తో పాటు పేదలకు గృహ లక్ష్మీ పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని తెలిపారు.నూతన మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 15 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులను కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఎన్నికలు పూర్తికాగానే ఈ నిధులతో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల అభివృద్ధి కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, అభ్యర్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం

# ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది

**రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**జనగామలో విస్తృతంగా మున్సిపల్ ఎన్నికల ప్రచారం**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07(ప్రభాత ఉదయం):**

జనగామ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం మరింత ఊపందుకుంది. రాష్ట్రస్థాయి నేత, మంత్రివర్గంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జనగామ పర్యటనతో జిల్లా కాంగ్రెస్ రాజకీయాల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఆయన రాకతో పార్టీ శ్రేణుల్లో ఆత్మవిశ్వాసం రెట్టింపు అయ్యిందని కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన శనివారం ఈ పర్యటనను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందస్తుగా రూపొందించిన షెడ్యూల్ ప్రకారం, మధ్యాహ్నం ధర్మకంచఉఅంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నుంచి ప్రారంభమైన పర్యటన జనగామ పట్టణంలోని పలు ప్రధాన కూడళ్ల మీదుగా సాగుతూ ర్యాలీగా కొనసాగింది. మార్గమధ్యంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని మంత్రి పొంగులేటికి బ్రహ్మరథం పట్టారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "మీ కష్టాల్లో మీ కోసం నిరంతరం పోరాడుతున్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డి , నియోజకవర్గ అభివృద్ధి కోసం అలుపెరుగకుండా కృషి చేస్తున్నారు. పేదవాడి అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. గౌరవ ముఖ్యమంత్రి పేదల కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. గత పాలకులు బొమ్మలు చూపించి కాలం గడిపారు తప్ప పేదల కోసం చేసిందేమీ లేదు" అని విమర్శించారు. జనగామ నియోజకవర్గంలో ఇప్పటికే 305 ఇళ్లను మంజూరు చేశామని,మున్సిపాలిటీలో పేద ఆడబిడ్డల కోసం 600 ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తూ పట్టాలు లేని కుటుంబాలకు సంబంధించి 230 ఎకరాల అంశాన్ని పరిశీలించి న్యాయం చేస్తామని తెలిపారు. బతుకమ్మ కుంట మాదిరిగానే రంగప్ప చెరువు అభివృద్ధికి కూడా తాము ముందుండి పనిచేస్తామని స్పష్టం చేశారు. ఇంకా అధికార పార్టీ నాయకులు నిద్ర మత్తులో ఉన్నారని, వారికి బుద్ధి చెప్పాలంటే ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. "మీ అభివృద్ధి బాధ్యతను ప్రతాప్ రెడ్డి సమక్షంలో నేను తీసుకుంటాను" అని మంత్రి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, రంగప్ప చెరువు అభివృద్ధి, డ్రైనేజ్ పనులు, ఇండస్ట్రియల్ కారిడార్ వంటి కీలక అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని మంత్రి పొంగులేటిని కోరినట్లు తెలిపారు. జనగామ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పోరాడేందుకు తాను ముందుంటానని, మోకలిర్రి సహా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు.డీసీసీ అధ్యక్షురాలు లాకవత్ ధన్వంతి మాట్లాడుతూ, పేదలకు జాగా గానీ, ఇళ్లు కావాలంటే కాంగ్రెస్ నాయకత్వం అవసరమని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో 53/1 సర్వే నెంబర్‌లోని కాలనీలో నివసిస్తున్నవారు ఇంటి హక్కుల విషయంలో ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యపై వేదిక మీద హామీ ఇవ్వాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమం లో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ ప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ను ఆవిష్కరిస్తున్న ప్రణవ భక్త సమాజం సభ్యులు

# మహా శివరాత్రి వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 7 (ప్రబాత ఉదయం)**

ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు అత్తాపూర్ రాంబాగ్ శ్రీ చిన్న అనంతగిరి శివాలయంలో మహా శివరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రణవ భక్త సమాజం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మొండ్ర నర్సింహ్మా, పుస్తకాల అశోక్ లు తెలిపారు. మహా శివరాత్రి మహోత్సవాల గోడ పత్రికను శనివారం దేవాలయం ఆవరణలో ఆవిష్కరించారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పుష్పాలంకరణ, జాగరణ కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్న వేలాది మంది భక్తులు శివాలయంలో పూజలు చేస్తారన్నారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రణవ భక్త సమాజం ఉపాధ్యక్షులు బర్ల మల్లారెడ్డి, కోశాధికారి ఎస్ బి హరినాథ్, కార్యదర్శులు కొండమీది హరినాథ్, రావుల గండయ్య. ముఖ్య సలహాదారులు ఎన్ మల్లారెడ్డి, కొలన్ సుభాష్ రెడ్డి , మ్యాడం రామేశ్వర్ రావు, ప్రచార కార్యదర్శులు షాబాద్ విజయ్ కుమార్, మొండ్ర ఐలయ్య, పెంటల సుధాకర్ రెడ్డి, మ్యాడం రాము. చెట్టిగారి నరేందర్ రావు. ఎం బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో పిన్నింటి నారాయణ రెడ్డి

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తా

**16వ వార్డు ప్రచారంలో దూసుకు పోతున్న కాంగ్రెస్ అభ్యర్థి కడమంచి సుశీల రమేష్**

**జనగామ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి 07(ప్రభాత ఉదయం):**

జనగామ మున్సిపాలిటీ ఎన్నికలలో 16 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కడమంచి సుశీల రమేష్ తన వార్డులో శనివారం ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సుశీల రమేష్ మాట్లాడుతూ ఒకసారి మాకు అవకాశం ఇవ్వండి వార్డు అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తానని అన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి సహకారంతోవార్డులో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరిస్తానని, చెప్పుకుంటూ ప్రచారం చేశారు. స్థానికంగా ఉండే ప్రజలకు ఇండ్లులేని వారికీ ఇందిరమ్మ ఇండ్ల, నూతన పింఛన్లు అత్యధికంగా తీసుకొస్తానని వార్డు ప్రజలకి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమం లో వార్డు ఎన్నికల ఇంచార్జ్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జనగామ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డి, 16 వార్డు అధ్యక్షుడు గాదపాక ప్రశాంత్, డి భాస్కర్ ఈ యాదగిరి ఇస్మాయిల్ నిడిగొండ ముత్యాల్, పత్రీ నరసయ్య, టి. చిన్న ఎల్లమ్మ, కడమంచి మల్లమ్మ, టి. పెద్ద ఎల్లమ్మ, పత్రీ కలమ్మ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



6 వ వార్డు అభ్యర్థి గుజ్జుల తుకారాం

# 6వ వార్డులో కారు జోరు

**పేద ప్రజల కు అండగా ఉంటా .. 6 వ వార్డు అభ్యర్థి గుజ్జుల తుకారం**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07(ప్రభాత ఉదయం)**

జనగామ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆరో వార్డులో కారు జోరు కొనసాగిస్తున్నది. ఆరో వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుజ్జుల తుకారం శనివారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పేద ప్రజలందరికీ తమ వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు ఎమ్మెల్యే కోటాలో వచ్చిన వాటిని నిజమైన లబ్ధిదారులకు అందిస్తానన్నారు. 6 వ వార్డు ప్రజలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుజ్జుల తుకారాంకు ఒకసారి అవకాశం ఇవ్వండి మిగతా అభివృద్ధి అంతా నేను చూసుకుంటా అని ప్రజలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# గౌతమ్‌నగర్‌లో రూ.15 లక్షల వ్యయంతో సిసి రోడ్ నిర్మాణ పనులు ప్రారంభం

**ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం**

**ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

కూకట్ పల్లి, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్‌నగర్‌లో స్థానిక ప్రజల రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు రూ.15 లక్షల వ్యయంతో సిసి రోడ్ నిర్మాణ పనులను ఏఈ వరుణ్ దేవ్, స్థానికులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడం మా ముఖ్య లక్ష్యం అని, గౌతమ్‌నగర్‌లో చాలా కాలంగా ఉన్న ఈ చిన్న పాటి రోడ్డు సమస్యను గుర్తించి వెంటనే చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ సిసి రోడ్ నిర్మాణంతో ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు కలగడంతో పాటు వర్షాకాలంలో నీటి నిల్వ, మట్టి సమస్యలు కూడా తగ్గుతాయి" అని తెలిపారు.స్థానిక నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో ఫతేనగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, గౌతమ్‌నగర్‌లో ప్రారంభమైన ఈ సిసి రోడ్ పనులు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్త నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కంచి బిక్షపతి, శశి, కన్నయ్య, ఎల్లయ్య గౌడ్, బాలాజీ, సలావుద్దీన్, లక్ష్మి, రహిమ, ప్రియా, అబ్దుల్ మాలిక్, సుశాంత్, పాండు నాయక్, సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రంగప్ప చెరువును బతుకమ్మ కుంట తరహాలో అభివృద్ధి చేస్తా


**వచ్చే బతుకమ్మ సంబరాలు రంగప్ప చెరువులో జరుపుకుందాం**

**5వ వార్డు ఓటరును నేను**

**ఈ వార్డు అభివృద్ధికి నా సొంత నిధులతో అభివృద్ధి చేస్తా**

**5వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి గజ్వేల్ ప్రతాప్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07(ప్రభాత ఉదయం):**




జనగామ మున్సిపాలిటీ ఎన్నికల్లో 5వ వార్డు లో శనివారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వార్డు పరిధిలో ఉన్న రంగప్ప చెరువును బతుకమ్మ కుంట తరహాలో అభివృద్ధి చేస్తానని, వచ్చే బతుకమ్మ సంబరాలు రంగప్ప చెరువులో జరుపుకుందామన్నారు.

5వ వార్డు ఓటరుగా నేను ఉన్నానని, ఈ వార్డు అభివృద్ధికి నా సొంత నిధులతో అభివృద్ధి చేస్తున్నారు. సీసీ రోడ్లు మురుగునీటి కాలువలు యువతకు జిమ్ము, లైబ్రరీ తదితర అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు.

5వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి విద్యావంతుడు, గజ్వేల్ ప్రతాప్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ పెద్ది రాజిరెడ్డి, న్యాయవాది పానుగంటి శ్రీనివాస్, ఎండీ సలీమ్, కామిడి శ్రీనివాస్ రెడ్డి, బాల్దే సిద్ధిలింగం, కొండి వెంకట్ రెడ్డి, సిద్దిరామి రెడ్డి, ఎండీ అజీమ్, ఆంజనేయులు, తిరుమల్ రెడ్డి, చింతల వెంకటయ్య, ఇందిరమ్మ, డబుల్ బెడ్ రూమ్, గీత నగర్ కాలనీ ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా

# వీరనారి చాకలి ఐలమ్మ , దొడ్డి కొమురయ్య పోరాటాల గడ్డ జనగామ

**జనగామలో రౌడీలకు గుండాలకు ఎలాంటి స్థానం లేదు...**

**బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్లను గెలిపించాలని, పిలుపునిచ్చిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి...**

జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 7, (ప్రభాత ఉదయం) : జనగామవ ఋన్సిపాలిటీ పరిధిలోని 5, 6, 7, 8, 9, 10 వ వార్డు లలో అభ్యర్థుల గెలుపు కోసం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి శనివారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఐదో వార్డు అభ్యర్థి గజ్వేల్ ప్రతాప్, ఆరోవ అభ్యర్థి గుజ్జుల తుకారం, ఏడో వార్డు అభ్యర్థి మహమ్మద్ కమర్, ఎనిమిదో వార్డ్ అభ్యర్థి పగిడిపాటి సుధా సుగుణాకర్ రాజు, 9వ వార్డు అభ్యర్థి గునిగంటి వెన్నెల, పదో వార్డ్ అభ్యర్థి నీలం శ్రీలతల వార్డు లలో కార్నర్ మీటింగ్ లు పెట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని పట్టణ ప్రజలను కోరారు.ప్రత్యర్థి పార్టీలు అబద్ధపు ప్రచారాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయని, అమలు కాని హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఎమ్మెల్యే విమర్శించారు. జనగామలో గుండాలకు, రౌడీ రాజకీయాలకు ఎలాంటి స్థానం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ ఇంచార్జ రౌడీలా వ్యవహరిస్తూ... బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను బెదిరిస్తున్నారని, కిడ్నాప్‌లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వీరనారి చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య లు జన్మించిన పోరాటాల గడ్డ అయిన జనగామలో రౌడీలకు చోటు లేదని అన్నారు. జనగామ జిల్లాను ఇచ్చింది కేసీఆర్, వారి నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీయేనని గుర్తు చేశారు. జిల్లాను మరింత అభివృద్ధి చేయాలంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.శాసనసభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తన స్వంత నీలిమ హాస్పిటల్‌లో గత రెండు సంవత్సరాలుగా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నానని చెప్పారు. రాబోయే మూడు సంవత్సరాలు కూడా ఉచిత వైద్య సేవలు కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్నామని, నిమ్స్ ఆసుపత్రిలో అత్యవసర వైద్యం కోసం ఎల్ ఓ సిలు మంజూరు చేస్తున్నామని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనను ప్రజలు పోల్చి ఆలోచించి ఓటు వేయాలని కోరారు.పట్టణ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేశం, బాల్నె సిద్ధి లింగం, పెద్ది రాజిరెడ్డి, ఇర్రి రమణారెడ్డి, చల్లా శ్రీనివాసరెడ్డి, గంగం సతీష్ రెడ్డి, ఈదులకంటి ప్రతాపరెడ్డి, జూకంటి శ్రీశైలం, కొండి వెంకటరెడ్డి, పందిపెల్లి సిద్ధరామిరెడ్డి, ఎండి అజీమ్, వడ్డేపల్లి మల్లారెడ్డి, ఎండి ఫెరోజ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీస్ జోన్ అధికారుల మొబైల్ నెంబర్లు

**చేవెళ్ల, ఫిబ్రవరి 7(ప్రభాత ఉదయం)**

ఫ్యూచర్ సిటి కమిషనరేట్ పరిధిలో చేవెళ్ల జోన్ గల పోలీసు అధికారులకు గల పాత ఫోన్ నంబర్స్ స్థానం లో కొత్త ఫోన్ నంబర్స్ కేటాయించబడినవి. చేవెళ్ల ఏసిపి మొబైల్ నెంబర్

8712680304 , చేవెళ్ల ఇన్స్పెక్టర్ మొబైల్ నెంబర్,
8712680420 , శంకర్పల్లి ఇన్స్పెక్టర్ మొబైల్ నెంబర్
8712663465 , మోకిలా ఇన్స్పెక్టర్ మొబైల్ నెంబర్
8712663334 , మొయినాబాద్ ఇన్స్పెక్టర్ మొబైల్ నెంబర్
8712680390 , షాబాద్ ఇన్స్పెక్టర్ మొబైల్ నెంబర్
8712663450 , శంషాబాద్ ఇన్స్పెక్టర్ మొబైల్ నెంబర్
8712663300.

# చేవెళ్ల మున్సిపాలిటీలో బిఆర్ఎస్ గెలుపు ఖాయం

### మైలార్ దేవుపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్

### కాంగ్రెస్ హామీలతో మరోసారి మోసపోవొద్దు :

### అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ఓడించాలి

### బీఆర్ఎస్ పార్టీతోనే మున్సిపాలిటీల అభివృద్ధి..





**చేవెళ్ల,,ఫిబ్రవరి07(ప్రభాత ఉదయం)**

చేవెళ్ల మున్సిపాలిటీలో ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని మైలార్ దేవ్పల్లి డివిజన్ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ అన్నారు. శనివారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాలతో చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల మున్సిపాలిటీ మల్కారం పరిధిలోని 04,11వ వార్డులలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్,తో పాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులతో పాటు అభ్యర్థులు పావని,శివారెడ్డిలకు మద్దతుగా ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు,పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రజలు అడుగడుగునా,కేసీఆర్ ను గుర్తుకు చేసుకుంటూ,ఈ కాంగ్రెస్ ప్రభుత్వ హామీల విషయాన్నీ ప్రస్థావిస్తూ వృద్దులు,మహిళలు రైతులు అడుగడుగునా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారన్నారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రజానికానికి హామీలిచ్చి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మున్సిపల్ ఎన్నికల్లో బొందపెట్టాలని ఎస్.వెంకటేష్ పిలుపునిచ్చారు.గత రెండున్నర సంవత్సరాల్లో మున్సిపాలిటీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు.రాజకీయ వ్యతిరేకతలు బీఆర్ఎస్ పార్టీపై ఉండవచ్చు కానీ ప్రజలపై పొరపాటు చేయరాదు అని చెప్పారు.చేవెళ్ల అభివృద్ధికి బిజెపి ఎంపీ నుంచి ప్రజలు ఆశించినప్పటికీ,విమర్శలకే పరిమితం కావడంపై ఆవేదన వ్యక్తం చేశారు.విమర్శలతో మాత్రమే ప్రజల సమస్యలు పరిష్కరించలేవని అన్నారు.చేవెళ్ల మున్సిపాలిటీని బీఆర్ఎస్ కౌన్సిలర్లకు అప్పగిస్తే,నిధులు తెచ్చి అభివృద్ధి చేయడమే వారి బాధ్యత అని తెలిపారు.ప్రజల ఆశీర్వాదంతో అన్ని మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించి జండా ఎగరవేస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మేయర్ ప్రేమ్ గౌడ్,రాము యాదవ్,గుమ్మడి కుమార్,కొంపల్లి జగదీష్,గంజి రాజు,ప్రదీప్ చిన్న,రిషి తదితరులు పాల్గొన్నారు.

### ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం

## ఓటుకు నోటు ఆధారాలు తగులబెట్టారన్న కెటిఆర్

### ప్రమాదంపై అనుమానాలున్నాయని ఎక్స్ వేదికగా వెల్లడి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం)**



హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానాలు వ్యక్తం చేశారు. ఓటుకు నోటు కేసుకు సంబంధించిన వాయిస్ రికార్డింగ్‌లను, ఫోన్ ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం పుట్టించిన తప్పుడు ఆధారాలను కప్పిపుచ్చడానికి చేసిన ప్రయత్నంగా కనిపిస్తుందని సందేహం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందించారు. కాగా, బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ కూడా ట్విట్టర్ వేదికగా స్పందించారు. మొత్తం ల్యాబ్ కాలిపోతుంది.. ఏ ఆధారాలు నాశనం చేశావు అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో శనివారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ల్యాబ్‌లోని మొదటి అంతస్తులో ఉన్న కంప్యూటర్ ల్యాబ్‌లో తొలుత మంటలు చెలరేగాయి. నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో లోపల ఉన్న కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టంగా నల్లటి పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఐదు ÷రిరజన్లతో మంటలనున అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కాగా, ప్రమాదం గురించి తెలియగానే నార్త్ జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ల్యాబ్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ల్యాబ్‌లో కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఏవైనా దెబ్బతిన్నాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చిన తర్వాత ఆస్తి నష్టంపై స్పష్టత వస్తుందని పోలీసులు తెలిపారు.



## ముంబై మేయర్ పదవి బిజెపికే

### బిజెపి మేయర్ అభ్యర్థిగా రితూ తావ్డే

### డిప్యూటి మేయర్‌గా శివసేన కార్పొరేటర్ సంజయ్ శంకర్ ఘాడి

### నామినేషన్లు దాఖలు..11న ఎన్నిక

**ముంబై, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం)**

ముంబయి మేయర్ పదవిని బిజెపి దక్కించుకోవడం ఖాయమైంది. ఈ క్రమంలో అధికార మహాయుతి కూటమి అభ్యర్థిని ఖరారు చేసింది. భాజపా కార్పొరేటర్ రితూ తావ్డే ఈ బరిలోకి దిగనున్నట్లు ఆ పార్టీ నేత అమిత్ సతమ్ ప్రకటించారు. పార్టీ అగ్ర నాయకత్వంతో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. స్థానికంగా భాజపా సీనియర్ నేత అయిన రితూ మూడుసార్లు కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ విద్యా కమిటీ అధ్యక్షురాలిగా పనిచేసిన అనుభవం కూడా ఆమెకు ఉంది. ఇక, డిప్యూటీ మేయర్ పదవికి కూటమి అభ్యర్థిగా శివసేన కార్పొరేటర్ సంజయ్ శంకర్ ఘాడిని ఎంపిక చేసినట్లు సతమ్ వెల్లడించారు. రితూ, సంజయ్‌లు శనివారం నామినేషన్లు దాఖలు చేశారు. ఫిబ్రవరి 11న మధ్యాహ్నం ఈ మేయర్ ఎన్నిక జరగనుంది. కాగా.. బృహన్ ముంబయి కార్పొరేషన్ బీఎంసీలో 227 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. 118 చోట్ల (భాజపా 89, శివసేన 29) గెలుపును కైవసం చేసుకుంది. ఇక, శివసేన (యూబీటీ) 65, దాని మిత్రపక్షాలైన మహారాష్ట్ర నవనిర్మాణ సేన 6, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (శరద్‌పవార్) 1, కాంగ్రెస్ 24, ఏఐఎంఐఎం 8, ఎన్సీపీ (అజిత్ పవార్) 3, సమాజ్ వాద్ పార్టీ 2 స్థానాలను దక్కించుకున్నాయి. అయితే బిజెపి పైచేయి సాధించడంతో ఇప్పుడు మేయర్ కోసం పట్టుపట్టింది.



## ఎన్నికలను సమర్థవంతంగా.. నిర్వహించుటకు అవగాహన కార్యక్రమం

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07(ప్రభాత ఉదయం)**

జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికలను సమర్థవంతంగా, పారదర్శకంగా, చట్టబద్ధంగా నిర్వహించేందుకు గాను పోలింగ్, ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) ప్రక్రియలపై ఎన్నికల విధుల్లో పాల్గొనే పిఓ, ఏపీవో లకు శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, ట్రైనింగ్ నోడల్ అధికారిణి మాధురి షా పాల్గొని అధికారులకు విపులమైన మార్గనిర్దేశం చేశారు.పోలింగ్ ప్రక్రియలో పాటించవలసిన నియమాలు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటర్లకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు, శాంతియుత వాతావరణంలో పోలింగ్ నిర్వహణ, ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. పోలింగ్ సమయంలో ఎదురయ్యే సాధారణ సమస్యలు, వాటి పరిష్కార విధానాలపై కూడా అధికారులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియలో వార్డు వారీగా క్రమబద్ధంగా కౌంటింగ్ నిర్వహణ, ప్రారంభ,తుది కౌంటింగ్ విధానం, సందేహాస్పద బ్యాలెట్ పేపర్ల పరిశీలన, రీకౌంటింగ్‌కు సంబంధించిన నిబంధనలు, ఫలితాల ప్రకటన విధానం వంటి అంశాలను సవివరంగా వివరించారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తం ఎన్నికల నియమావళి ప్రకారం పారదర్శకంగా నిర్వహించాల్సిన అవసరాన్ని అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి అధికారి తన బాధ్యతను పూర్తి అవగాహనతో, నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడే విధంగా ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై సైబరాబాద్ పోలీసుల ఉక్కుపాదం

### 9 కేసుల ఛేదన...12 మంది నిందితుల అరెస్టు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం)**

సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు జనవరి 30 నుంచి ఫిబ్రవరి 5 వరకు చేపట్టిన ప్రత్యేక దర్యాప్తులో భాగంగా మొత్తం 9 సైబర్ క్రైమ్ కేసులను విజయవంతంగా ఛేదించి, దేశంలోని పలు రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న 12 మంది నిందితులను అరెస్టు చేసినట్లు సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్ తెలిపారు. ఈ అరెస్టుల్లో అత్యధికంగా 7 అరెస్టులు ట్రేడింగ్ మోసాలకు సంబంధించినవని తెలిపారు. మొత్తం కేసుల్లో ట్రేడింగ్ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, పార్ట్‌టైం జాబ్ ఫ్రాడ్, మ్యాట్రిమోనీ ఫ్రాడ్ వంటి వివిధ రకాల సైబర్ నేరాలు ఉన్నట్లు వెల్లడించారు. అదే సమయంలో బాధితులకు ఊరట కలిగించే విధంగా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, సైబరాబాద్ 58 కేసుల్లో 406 రిఫండ్ ఆర్డర్లను సాధించిందని డీసీపీ తెలిపారు. వీటి ద్వారా మొత్తం రూ.1,04,17,082/- రూపాయలను బాధితులకు తిరిగి చెల్లించనున్నట్లు చెప్పారు. ఇది సైబర్ నేరాలపై కఠిన చర్యలతో పాటు బాధితుల ఆర్థిక పరిరక్షణకు పోలీస్ శాఖ ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ దర్యాప్తులో కీలకంగా వెలుగులోకి వచ్చిన కేసుల్లో ఒకటిగా రూ22.80 లక్షల జాబ్ ఫ్రాడ్ కేసు ఉందని డీసీపీ వివరించారు. ఈ కేసులో నిందితులు ఒక ప్రముఖ ఎంఎన్‌సీలో సాఫ్ట్‌వేర్ డెవలపర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి బాధితుడి నుంచి రూ 20,80,007/- తీసుకున్నారని తెలిపారు. నిందితుడు జాబ్ పోర్టల్ ఉద్యోగిలాగా నటిస్తూ దరఖాస్తు, ఇంటర్వ్యూ, ప్రాసెసింగ్ ఛార్జీల పేరుతో డబ్బు వసూలు చేశారని, డబ్బు తీసుకున్న తర్వాత అపాయింట్‌మెంట్ లెటర్ ఇవ్వకుండా, రీఫండ్ కూడా చేయకుండా పూర్తిగా స్పందించడం మానేశారని వివరించారు. ఈ కేసులో ప్రధాన నిర్వాహకుడైన పురుషోత్తం శర్మతో పాటు, కమిషన్ ఆధారంగా సిమ్ కార్డులు మరియు బ్యాంకు ఖాతాలు సరఫరా చేసిన కుల్దీప్ కుమార్ సునీల్ అనే ఇద్దరు ఢిల్లీకి చెందిన నిందితులను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసినట్లు వెల్లడించారు.



## 5వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి సమ్ము రాజేశ్వరి-మహేందర్ విస్తృత ప్రచారం

**పటాన్ చెరు, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం):**

అధికార పార్టీ అభ్యర్థుల ప్రచారం గడ్డపోతారం మున్సిపాలిటీ ఖాజిపల్లి, జిఎంఆర్ కాలనీ లో జోరుగా కొనసాగుతోంది.అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సమ్ము రాజేశ్వరి మహేందర్ 5వ వార్డులో ప్రచారాన్ని ఉధృతం చేశారు. గడపగడపకు వెళ్లి ఓటర్లను ఓట్లు వేయమని అభ్యర్థించారు. తనకు అవకాశం ఇచ్చి గెలిపిస్తే వార్డు అభివృద్ధి పనులకు అన్ని విధాల కృషి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. నమూనా బ్యాలెట్ పత్రాన్ని ఓటర్లకు చూపిస్తూ చేతి గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రజా పాలన సంక్షేమ పథకాలు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,వార్డు ఓటర్లు పాల్గొన్నారు.



## 8 వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి చిరుమని సంధ్య సురేష్ ముదిరాజ్ విస్తృత ప్రచారం

**పటాన్ చెరు, ఫిబ్రవరి 7 (ప్రభాత ఉదయం):**


మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని ఖాజీపల్లిలో విస్తృతంగా ప్రచారం కొనసాగుతోంది. అధికార పార్టీకి చెందిన 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి చిరుమని సంధ్య సురేష్ ముదిరాజ్ 8వ వార్డులో ప్రచారాన్ని ఉధృతం చేశారు. గడపగడపకు వెళ్లి ఓటర్లను ఓట్లు వేయమని అభ్యర్థించారు. తనకు అవకాశం ఇచ్చి గెలిపిస్తే వార్డు అభివృద్ధికి అన్ని విధాల అండగా ఉంటానని ఓటర్లకు హామీ ఇచ్చారు. బ్యాలెట్ నమూనా పత్రాన్ని ఓటర్లకు చూపిస్తూ ఇంటింటా తిరుగుతూ చేతి గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రజా పాలన సంక్షేమ పథకాలు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు,వార్డు ఓటర్లు, తదితరులు పాల్గొన్నారు.



## అమెరికాతో ఒప్పందం మనకే నష్టం

### మన రైతులకు తీరని అన్యాయం జరగనుంది

### ఎక్స్ వేదికగా కాంగ్రెస్ జైరామ్ రమేశ్ విమర్శలు



భారత్ అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కేంద్రాన్ని తీవ్రంగా విమర్శించారు. అమెరికా వ్యవసాయోత్పత్తులపై భారత్ దిగుమతి సుంకాల్ని తగ్గించడం వల్ల అమెరికా రైతులకే ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఇటీవల విడుదల చేసిన అమెరికా-భారత్ సంయుక్త ప్రకటనలో.. ఆ ఒప్పందంకి సంబంధించిన వివరాలేమీ లేవు. భారత్ ఇకపై రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకోదనే విషయం మాత్రం స్పష్టంగా తెలుస్తుంది. అలాగే రష్యా నుండి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా చమురు కొనుగోలు చేస్తే 25 శాతం జరిమానాను భారత్‌పై తిరిగి విధించ్చని అమెరికా ప్రకటించింది' అని రమేష్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడిని ఆయన విమర్శించారు. ట్రంప్‌తో మోడీ దిగిన ఫొటోలను ప్రస్తావిస్తూ.. 'ఫొటో ఆప్స్ భారతదేశానికి పెద్దగా ప్రయోజనం చేకూర్చలేదని, దౌత్య వైఫల్యాన్ని సూచిస్తున్నాయని ఆయన అన్నారు. భారతీయ రైతులను పణంగా పెట్టి అమెరికన్ రైతులకు సహాయం చేయడానికి భారతదేశం దిగుమతి సుంకాలను తగ్గిస్తుంది. ఈ ఒప్పందంతో అమెరికా నుండి భారత్ వార్షిక దిగుమతులు మూడురెట్లు పెరుగుతాయి. మన దీర్ఘకాల వస్తువుల వాణిజ్య మిగులు తుడిచిపెట్టుకుపోతుంది. భారత్ నుంచి అమెరికాకు ఐటి, ఇతర సేవల ఎగుమతులపై తీవ్ర అనిశ్చితి కొనసాగుతుంది. అలాగే అమెరికాకు ఎగుమతులు చేసే భారత్ వస్తువులపై గతకంటే ఎక్కువ సుంకాలు విధిస్తారు. దీన్నిబట్టి చూస్తే.. ట్రంప్‌ను చేసుకున్న కౌగిలింతలు, దిగిన ఫొటోలు పెద్దగా ఫలించలేదు. నమస్తే ట్రంప్.. హౌడీ మోడీపై స్కోర్ చేసింది. స్నేహితుడు ఇకపై స్నేహితుడు కాదు అని జైరాం రమేశ్ అన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608